**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 29.07.2017.**

# <u>అజిత్ సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ ఏరియాలో విజయవాడ పోలీసుల ఫుట్ మార్చ్</u>

***మొత్తం 29 మందిని అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.***

ఈ మధ్యకాలంలో విజయవాడ నగరంలో జరుగుతున్న నేరాలు మరియు ఇతరత్రా అసాంఘిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని నేరాలను మరియు అసాంఘిక కార్యక్రమాలను చేస్తున్న వ్యక్తులపై గట్టినిఘా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు అనగా 29.07.2017 నగర జాయింట్ కమీషనర్ శ్రీ రమణకుమార్ ఐ.పి.యస్ పర్యవేక్షణలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐ.పి.యస్ గారు, ఏ.సి.పి. సౌత్, వెస్ట్ మరియు ఏ.సి.పి.టాస్క్‌ఫోర్స్ మరియు వారి సిబ్బందితో కలిసి మొత్తం 60 మంది సిబ్బందితో రెండు బృందాలుగా ఏర్పడి అజిత్ సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అజిత్ సింగ్ నగర్, లూనా సెంటర్, లెనిన్ సెంటర్, న్యూరాజ రాజేశ్వరీపేట ఏరియాలలో ఫుట్ మార్చ్‌ను నిర్వహించినారు.

ఈ క్రమంలో అయా ఏరియాలలో ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి ప్రజల సమస్యల గురించి మరియు అక్కడ జరుగుతున్న నేరాలు, అసాంఘిక కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. అంతేకాకుండా అనుమానంగా ఉన్న సుమారు 29 మందిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది. వీరిలో 14 మందిపై అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ రౌడీషీట్‌లు ఉన్నాయి. మిగిలిన 15 మందిని అనుమానస్పద వ్యక్తులుగా గుర్తించి వారందరిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది. వీరందర్ని బైండోవర్ చేసి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి వారిని యం.ఆర్.ఓ గారి వద్ద హాజరుపరచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జాయింట్ సి.పి. గారి పర్యవేక్షణలో ఏర్పడిన రెండు బృందాలు ఆయా ఏరియాలలో తిరిగి వారి సమస్యలను తెలుసుకుని తదుపరి వారికి ఎటువంటి సమస్యలు వచ్చిన డయల్ 100కు గాని, పోలీస్‌స్టేషన్ వారికి గాని తెలియజేయవల్సిందిగా కోరడమైనది.

---xxx---